జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 08 జనవరి 2026 పేజీలు : 14



2 లో..

వేగం కన్నా ప్రాణం మిన్న

# పోలింగ్ స్టేషన్ల పరిశీలన .. ఆర్డీవో కృష్ణారెడ్డి

ఆలేరు జనవరి 7 ( ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ స్టేషన్లను బుధవారం ఆర్డిఓ కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రాఫ్ టు ఓటర్ లిస్ట్ జాబితా పై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. అధికారులకు పలు సూచనలు ఇచ్చారు . ఈ కార్యక్రమంలో కమిషనర్ బర్ల శ్రీనివాస్, తాసిల్దార్ ఆంజనేయులు, మేనేజర్ జగన్మోహన్ , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు



# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు

-రానున్న రెండు సంవత్సరాలలో రెండు విడతలగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

-మోడల్ ఇందిరమ్మ హౌసింగ్ కాలనీ నిర్మాణాలను ఈ మార్చి 31 లోగా పూర్తి చేస్తాం

-లబ్ధిదారులను గుర్తించి తుది జాబితా రూపొందించాలని కలెక్టర్ ను ఆదేశించిన మంత్రి

-గత ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖను అస్తవ్యస్తం చేసింది

-రాష్ట్ర రెవెన్యూ ,గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

-దేశంలో ఎక్కడా లేనివిధంగా నిరుపేదలకు మోడల్ హౌసింగ్ కాలనీు రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



4 లో..

# ఈనెల 12న జరగనున్న కార్యక్రమం కరపత్ర ఆవిష్కరణ

కుమ్మరిలో ఐక్యతగా తరలి రండి

కుమ్మరిలో రాజకీయంగా ఐక్యతతో ముందుకు సాగాలి

తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం

2



# పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం.....

కోదాడ రూరల్.జనవరి 7( ప్రజా జ్యోతి)

కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు జిల్లా పరిషత్ పాఠశాలలో 2004-2005 సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు తమ చదువుకున్న పాఠశాలకు సహాయం చేయాలని ఆలోచనతో బుధవారం 9వేల రూపాయల నగదును హెడ్మాస్టర్ రామారావుకు అందించారు. జాతీయస్థాయి డ్రాయింగ్ పోటీలలో పాల్గొన్న విద్యార్థినిలు గోల్డ్ ,సిల్వర్, బ్రోన్జ్ పథకాలు సాధించడం ఎంతో ఆనందంగా ఉందని త్వరలో జరగబోయే ఇంటర్నేషనల్ డ్రాయింగ్ కాంపిటీషన్లో పాఠశాల విద్యార్థులు పాల్గొనేందుకు తమ ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు.






# లోయోలా టెక్నో స్కూల్లో మోటివేషనల్ కార్యక్రమం

చిట్యాల జనవరి 07 (ప్రజా జ్యోతి ప్రతినిధి): చిట్యాల పట్టణంలో లోయోలా టెక్నో స్కూల్ నందు బుధవారం నాడు విద్యార్థిని విద్యార్థులకు ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మోటివేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు తమ జీవితాలలో ఒక లక్ష్యం ఏర్పరచుకొని ఆ లక్ష్యాన్ని చేరుకోవడం కోసం క్రమశిక్షణ కృషితో లక్ష్యాన్ని చేరుకోవాలని దాంతోపాటు తల్లిదండ్రులను గురువులను గౌరవించాలని దేశభక్తి కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఫౌండేషన్ రీజనల్ గూడూరు అంజిరెడ్డి, మోటివేషన్ స్పీకర్ నందికొండ రవీందర్ రెడ్డి, కోట్ల సాయికిరణ్, పాఠశాల చైర్మన్ ఎన్ ఎఫ్ సుందర్రాజు, ప్రధానోపాధ్యాయులు ఎండి జమీరుద్దీన్, డైరెక్టర్లు తీగల కిరణ్, మోర్తాల వెంకన్న,బెల్లం శ్రవణ్, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లిని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలి

**నాంపల్లి,జనవరి,07(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని, బస్ డిపో ఏర్పాటు చేయాలని బీజేవైఎం రాష్ట్ర నాయకులు పానగంటి మహేష్ గౌడ్ అన్నాడు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో1982లో పూర్వ తాలూకా కేంద్రమైన నాంపల్లి అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే నాంపల్లి మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ చెయ్యాలని, గతంలో నాంపల్లి రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో 27 రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేసినప్పుడు మునుగోడు ఉప ఎన్నికలలో ప్రస్తుత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాంపల్లి ని రెవిన్యూ డివిజన్ గా చేస్తానని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని తెలిపారు. లేనియెడల మళ్లీ రెవెన్యూ డివిజన్ సాధన సమితితో మాట్లాడి ఉద్యమాన్ని ప్రారంభిస్తామని ఆయన అన్నారు.

# వేగం కన్నా ప్రాణం మిన్న

## -అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్

**హుజూర్ నగర్, (ప్రజా జ్యోతి):**

వేగంగా గమ్యం చేరాలని ఆరాటపడే ముందు ప్రాణం విలువనీ, తనపై ఆధారపడ్డ కుటుంబ సభ్యుల భవితవ్యాన్ని గురించి ఆలోచించుకోవాలని అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్ కోరారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక పాత బస్టాండ్ లో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ప్రయాణికులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఇటీవల అమలులోకి వచ్చిన నూతన చట్టాలలో రోడ్డు ప్రమాద కారకులకు కఠిన శిక్షలు నిర్దేశించబడ్డాయని, రోడ్డు యాక్సిడెంట్ కేసులో ముద్దాయిగా ఉంటే ఆ కఠిన శిక్షలు అనుభవించవలసి ఉంటుందని ఆమె తెలిపారు. వాహనాలు నడుపుతున్నప్పుడు మద్యం సేవించడం కానీ, హెల్మెట్ ధరించకపోవడం గానీ, సీటు బెల్టు పెట్టుకోకపోవడం గానీ, రోడ్డు భద్రత నియమ నిబంధనలను పాటించకపోవడం గానీ శిక్షరమని అటువంటి నేరాలకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు విధించబడతాయని ఆమె హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆమె ప్రయాణికులు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు తదితరుల చేత రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, ఎంఎస్ రాఘవరావు, నాగేష్ రాథోడ్, ఉదారి యాదగిరి,శంకర్ నాయక్, పెండెం సాయిరాం గౌడ్, నాగరాజు నాయక్, రామారావు, ఏఎస్ఐ బలరాం రెడ్డి, న్యాయశాఖ సిబ్బంది అనిత, సుశీల,పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ అందజేత

**చిట్యాల జనవరి 07(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో వికలాంగురాలైనటువంటి పల్లపు అనూష కు గ్యాస్ సిలిండర్ అందజేసిన చిట్యాల మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి అనంతరం మాట్లాడుతూ సమాజంలో ఎవ్వరు ఇబ్బందులు పడకూడదు అన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని ముఖ్యంగా వికలాంగులు నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు.గ్యాస్ సిలిండర్ అందజేసిన నాయకులకు అనూష కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడి శ్రీలత శ్రీను,సాగర్ల నరేష్, జాల యాదగిరి, సిర్పంగి లక్ష్మమ్మ, నర్రా రాములమ్మ, దాములూరి పృధ్వి, పల్లపు ఇద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 12న జరగనున్న కార్యక్రమం కరపత్ర ఆవిష్కరణ

## కుమ్మరిలో ఐక్యతగా తరలి రండి

## కుమ్మరిలో రాజకీయంగా

## ఐక్యతతో ముందుకు సాగాలి

## తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం



**నల్గొండ జనవరి 07(ప్రజా జ్యోతి ప్రతినిధి)**

: నల్గొండ జిల్లా అక్షర వేదిక కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం, నల్గొండ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా కన్వీనర్ రదరపు బిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో కుమ్మరి సంఘ బలోపేతం గురించి ఆయా సమస్యల గురించి చర్చించారు. అనంతరం ఈనెల 12 న జరిగే మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల్ మండలం ఏడు గ్రామాల సర్వసభ్య సమావేశ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కుమ్మర కులస్తులలో ప్రతి మున్సిపాలిటీ పరిధిలో కౌన్సిలర్ గా పోటీ చేసి విజయం సాధించాలని కోరారు. మున్సిపాలిటీలో పోటీ చేసిన ప్రతి సభ్యుడికి తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘ (టి ఆర్ ఎస్) మద్దతుగా ఉంటుందని తెలిపారు. మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల్ మండలం 7 గ్రామాల సర్వసభ్య సమావేశం ఈనెల 7న జరుగుతున్నది. గట్టుపల్ మండల కుమ్మర్లందరూ ఐక్యంగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అధ్యక్షులు నడికుడ జయంతి రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్, రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగం, రాష్ట్ర రాజకీయ విభాగం అధ్యక్షులు రాచకొండ కృష్ణయ్య, రాష్ట్ర యువత విభాగం అధ్యక్షుడు ఏడుకొండ శ్రీనివాస్, రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు కంభంపాటి సత్యనారాయణ, రాష్ట్ర కమిటీ సూచనలతో నల్గొండ జిల్లాలలో 6 నియోజకవర్గాలు 33 మండలాల కుమ్మర కులస్తులందరూ ఐక్యతతో ముందుకు సాగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ గంగాధర్ వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు చిట్టి మల్ల దశరథ, కంచర్ల రాము, బత్తుల కృష్ణయ్య, కంభంపాటి సతీష్, ఆరూరి బాల నర్సయ్య, ధూపాటి హరికృష్ణ, కామిశెట్టి శ్రీనివాస్, జిల్లా యువత విభాగం కన్వీనర్ ఏరుకొండ హరి, రాజకీయ విభాగం సిలువేరు దుర్గయ్య, నియోజకవర్గ ల ఇన్చార్జులు నిమ్మన కోటి శ్యాం ప్రసాద్, ఎలిజాల వెంకన్న, జమ్మిచెట్టి వేణుగోపాల్, కుల సంఘ సభ్యులు కుందనపల్లి బాలకృష్ణ, నాదెండ్ల అయ్యన్న, కామిశెట్టి రామకృష్ణ, నీలకంఠం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ కు ఘనస్వాగతం పలికిన చిరుమర్తి లింగయ్య

**చిట్యాల జనవరి 07 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు బుధవారం హైదరాబాద్ నుండి ఖమ్మం పర్యటనకు వెళ్తూ మార్గమధ్యలో చిట్యాల పట్టణంలో నకరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో ఆయనకు పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలకడం జరిగింది. ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలలో చిట్యాల పట్టణంలో ఘనవిజయం సాధించి బిఆర్ఎస్ సత్తా చాటాలని శ్రేణులకు దిశ నిర్దేశం చేయడం జరిగింది. కేటీఆర్ కు స్వాగతం పలకడానికి మండల వ్యాప్తంగా ఉన్నటువంటి బిఆర్ఎస్ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడల ఆది మల్లయ్య, బొబ్బలి శివ శంకర్ రెడ్డి, ఆవుల ఐలయ్య, రాచకొండ కృష్ణయ్యా, కొలను వెంకటేష్ గౌడ్, బలరాం, కల్లూరి మల్లారెడ్డి, కోలను సతీష్ గౌడ్, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, ఏపూరి సర్పంచ్ పాలెం మహేష్, రుద్రవరం లింగస్వామి, గునుగంటి వెంకన్న,మర్ల రామిరెడ్డి, జిట్టా శేఖర్, ఆగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# బుద్ధ వనం సందర్శించిన జెన్కో డైరెక్టర్

**నాగార్జునసాగర్ జనవరి 7 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని బుధవారం తెలంగాణ జెన్కో హెచ్ ఆర్ డైరెక్టర్ ఎస్ యు కుమార్ రాజు జెన్కో ఉన్నతాధికారులతో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా బుద్ధ వనం లోని పలు విభాగాలను సందర్శించారు,వీరికి బుద్ధ వనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రులు బుద్ధవనం బ్రోచర్లతో, బుద్ధవనం కండువాలతో సత్కరించారు. అనంతరం వీరు మహాస్తుపం సమావేశ మందిరంలో బుద్ధ వనం విశేషాలు తెలియజేసే లఘు చిత్రాన్ని వీక్షంచారు.వీరితోపాటు జన్కో చీఫ్ ఇంజనీర్ మంగేష్ కుమార్,జెన్కో అధికారులు రఘురాం,వెంకట సత్య శివకుమార్ తదితరులు ఉన్నారు



# కుమ్మర మఠాన్ని అభివృద్ధి చేయాలన్న కుమ్మర సంఘం నాయకులు



**ఆలేరు జనవరి 7 (ప్రజా జ్యోతి )**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శాలివాహన కుమ్మర మఠం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్ ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ మండల అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడ లేనటువంటి కొలనుపాక గ్రామంలో 22 కులాలకు 22 మఠాలు ఉన్నాయి అందులో కుమ్మర మఠం ఒకటి ఈ మఠం శిథిలావస్థకు చేరింది. ప్రభుత్వం మఠాలను అభివృద్ధి చేసి నేటి తరానికి అందించాలని వారు పిలుపునిచ్చారు. కుమ్మర కుల బాంధవులందరికీ మీకు తోచిన సాయాన్ని అందించి మన మఠం అభివృద్ధికై కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధరి పరమేశ్వర్, మండల గౌరవ అధ్యక్షుడు గంగాధరి ఇస్తారి, కుమ్మర సంఘం ఆలేర్ మండల అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి జీవిలకపల్లి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షుడు శనిగరం హరీష్, అసోసియేట్ అధ్యక్షుడు కొరుటూరి బాల్ రాజు, కొరటూరి బిక్షపతి, తెరల నరసింహులు, రాజకీయ విభాగం కొరటూరి సతీష్, యువత విభాగం తాడూరి భాస్కర్,గంగాధరి సత్తయ్య, ఆలేరు టౌన్ అధ్యక్షుడు కొరుటూరి ఉపేందర్, గ్రామ శాఖల అధ్యక్షులు తేరాల సిద్ధులు, కొడెపాక నాగరాజు, కట్కూరి రవి, కోరుటూరి సిద్ధులు, గంగాధరి శ్రీనివాస్, నిడిగొండ ఆంజనేయులు, తాడూరి లక్ష్మయ్య, తేరాల ఇస్తారి, కొలనుపాక గ్రామ కుల పెద్దలు పాల్గొన్నారు.

# 10వ తేదీన కోదాడ కేంద్రంలో కర్ల రాజేష్ సంతాప సభ...

## ముఖ్యఅతిథి గా గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ..



**కోదాడ రూరల్ జనవరి 7.( ప్రజా జ్యోతి )**

గత నవంబర్ 16వ తేదీన పోలీస్ కస్టడీలో మరణించిన కోదాడ పట్టణం గాంధీనగర్ కాలనీకి చెందిన కర్ల రాజేష్ సంతాప సభను ఈ నెల 10వ తేదీన కోదాడ నియోజకవర్గ కేంద్రంలోజరుగుతున్నదని ఈ సభను విజయవంతం చేయడానికి ఈరోజు కోదాడ మండల పరిధిలోని చిమిరాల గ్రామంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఎస్పి రాష్ట్ర నాయకులు కందుకూరి సోమన్నమాదిగ,కొండపల్లి ఆంజనేయులుమాదిగ,ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇటీవల కాలంలో గత నవంబర్16వ తేదీన సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ కేసులో అక్రమంగా అరెస్టు కాబడి పోలీసుల చిత్రహింసల వల్ల పోలీస్ కస్టడీలోనే మరణించిన కర్ల రాజేష్ మరణానికి కారకులైన పోలీసుల పైన చట్టపరమైన శిక్షలు అమలు చేయాలని,వెంటనే చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేసి సర్వీసు నుంచి తొలగించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మరియు ఈనెల 10వ తేదీన కోదాడ నియోజకవర్గం లోకర్ల రాజేష్ సంతాప సభ జరుగుతుందని ఈ సభకు ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నారని,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కర్ల రాజేష్ కి ఘనంగా నివాళులర్పించడానికి మాదిగలంతా గ్రామ గ్రామాన వేలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి దుద్దేల గోపి కృష్ణ. ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు ఏసు మాదిగ,వల్ల దాసు సురేష్ మాదిగ,గ్రామ ఉపసర్పంచ్ బండ్ల సైదులు, గ్రామ శాఖ అధ్యక్షులు కొండ సూరి మాదిగ,నందిగామ స్వాతి వార్డు మెంబర్ మర్రి జ్యోతి నాదెండ్ల,విజయ్,అన్నపాక శ్రవణ్,గుండెపంగు సైదులు,దుద్దేల శ్రీను,చెరుకుంట్ల నాగరాజు,వల్లదాసు గోపాల వేణు కాంపాటి వేణుల జొన్నలగడ్డ రామారావు,తదితరులు పాల్గొన్నారు.

# గొలనుకొండలో గ్రామసభ ,,సర్పంచ్ ఇందూరి యాది రెడ్డి

**ఆలేరు జనవరి 7 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సాగర్ ఆధ్వర్యంలో గ్రామసభ బుధవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఇందూరి యాదిరెడ్డి హాజరై మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పార్టీలకు అతీతంగా పనిచేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ హెచ్ పి మానస, ఏఎన్ఎం కవితా




రెడ్డి,ఉప సర్పంచ్ బాకీ యాదగిరి , వార్డు సభ్యులు బిక్షపతి, సత్యనారాయణ, హైమావతి ,ఆండాలు, పద్మ అంజిరెడ్డి, రజిత ,వెంకటేష్ ఆశ కార్యకర్తలు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# ద్రావణాలుఉకషాయాల ప్రాయోగిక శిక్షణ

**గరిడేపల్లి,జనవరి 07,(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కేవీకే లో సేంద్రియ వ్యవసాయ శిక్షణ కార్యక్రమం మూడో రోజున,కృషి విజ్ఞాన కేంద్రం,నార్మ్,రాజేంద్రనగర్ వారి ఆర్థిక సహకారంతో,రైతులకు ప్రాయోగిక శిక్షణ అందించబడింది. ఈ సందర్భంగా మృతిక శాస్త్రవేత్త ఏ. కిరణ్ వివిధ పంటల్లో ఉపయోగించే సేంద్రియ ద్రావణాలు, కషాయాల తయారీ విధానం మరియు వినియోగ పద్ధతులపై రైతులకు అవగాహన అందించారు. ఇవీ పంటల పెరుగుదలకు,పురుగు మరియు రోగ నియంత్రణలో ముఖ్యమైనవని ఆయన వివరించారు. అనంతరం రిటైర్డ్ శాస్త్రవేత్త బి.లవకుమార్ మాట్లాడుతూ సమగ్ర వ్యవసాయ పద్ధతులు,పశుపోషణ,సహజ వనరుల వినియోగం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంపొందించుకోవడం పై సమాచారం అందించారు. డాక్టర్ పి. అక్షత్ సాయి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సేంద్రియ వ్యవసాయ ప్రోత్సాహక పథకాలు,సబ్సిడీలు, అర్హతలు,దరఖాస్తు విధానాల గురించి వివరించారు. ఈ శిక్షణలో శాస్త్రవేత్తలు ఎ.కిరణ్, పి అక్షత్ సాయి,సుమారు 50 మంది రైతులు పాల్గొన్నారు.




# మధుకర్ కు 50,000 ఆర్థిక సహాయం

**సిసిఎస్ ప్రెసిడెంట్ చిలుకు స్వామి**

**ఆలేరు జనవరి 7 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన మధు కుమార్ ప్రమాదవ శత్తు రైలు ప్రమాదానికి గురి కావడంతో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆలేరు బ్రాంచ్ ఆధ్వర్యంలో సిసిఎస్ ప్రెసిడెంట్ చిలుకు స్వామి మజ్దూర్ యూనియన్ ఇన్సూరెన్స్ కింద 50వేల రూపాయలు బుధవారం అందించారు. అదేవిధంగా ఫినరల్ అమౌంట్ కింద పదివేల రూపాయలు, సంస్థలో తీసుకున్నటువంటి 6,3890 రూపాయలు మాఫీ చేయడం జరిగిందన్నారు. సిసిఎస్ సొసైటీ ద్వారా న్యాచురల్ బెనిఫిట్ ఫండ్ అతని భార్య సునీతకు నాలుగు లక్షల 74,995 అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ చైర్మన్ సెక్రటరీ, డెల్గేట్ మరియు డివిజనల్ యూత్ కమిటీ మెంబర్ ఉద్యోగుల పాల్గొన్నారు



# హెల్మెట్ ఉంటేనే పెట్రోల్..!

**హాలియా,జనవరి7(. ప్రజా జ్యోతి)**

రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నేటి నుంచి (బుధవారం) హాలియా




పట్టణంలోని పెట్రోల్ బంకులలో నో హెల్మెట్.. నో పెట్రోల్ నిబంధనను అమలు చేయాలని హాలియా ఎస్ ఐ సాయి ప్రశాంత్ పెట్రోల్ బంక్ యజమానులకు సూచించారు. మండల పరిధిలోని పెట్రోల్ బంకుల్లో హెల్మెట్ ధరించకుండా పెట్రోల్ బంకు విచ్చేసిన ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ సరఫరా చేయొద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా ద్విచక్ర వాహనదారులే అధికంగా ప్రాణాలు కోల్పోతున్నారని ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం వలన తలకు తీవ్రమైన గాయాలు తగిలి ప్రాణం నష్టం సంభవించిన దాఖలాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం ప్రజల ప్రాణాలను కాపాడడం లక్ష్యంగా తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన భద్రతతో పాటు కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా హెల్మెట్ ధరించి మాత్రమే వాహనం నడపాలని సూచించారు. తమ ప్రాణాలను తమ ప్రాణాలను తాము కాపాడుకోవాలని పోలీస్ లు కోరారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు

**-రానున్న రెండు సంవత్సరాలలో రెండు విడతలగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పంపిణి**

**-మోడల్ ఇందిరమ్మ హౌసింగ్ కాలనీ నిర్మాణాలను ఈ మార్చి 31 లోగా పూర్తి చేస్తాం**

**-లబ్ధిదారులను గుర్తించి తుది జాబితా రూపొందించాలని కలెక్టర్ ను ఆదేశించిన... మంత్రి**

**-గత ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖను అస్తవ్యస్తం చేసింది**

**-రాష్ట్ర రెవెన్యూ ,గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**

**-దేశంలో ఎక్కడా లేనివిధంగా నిరుపేదలకు మోడల్ హౌసింగ్ కాలనీ రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హుజూర్ నగర్ జనవరి 07 (ప్రజా జ్యోతి)**

రానున్న 2 సంవత్సరాలలో 2 విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పేదవాడికి పూర్తి భద్రత, భరోసా, ధైర్యాన్ని ఇచ్చే కార్యక్రమమే ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమమని ఆయన అన్నారు.

బుధవారం ఆయన సూర్యాపేట జిల్లా, హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రం సమీపంలో రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న 2160 ఇందిరమ్మ ఇళ్ల కాలనీలో గృహ నిర్మాణాలను తనిఖీ చేశారు . అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం కాలేశ్వరం పేరుతో లక్ష కోట్లు కొల్లగొడితే ఆ ఒడిదుడుకులను ఎదుర్కొంటూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి విడతన 22500 కోట్ల రూపాయలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో 3500 చొప్పున 4 లక్షల 50వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని తెలిపారు. రాజకీయాల కతీతంగా కులం, మతం, వర్గం పేరు అడగకుండా అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని చెప్పారు. ఒక్కో ఇంటికి 5 లక్షల రూపాయలు వెచ్చించి ఇండ్లు కట్టిస్తున్నామని, ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ప్రతి సోమవారం దశలవారీగా బిల్లులు చెల్లిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇటీవల అసెంబ్లీలో తమ ఎమ్మెల్యేలతో పాటు, ఇతర పార్టీ ఎమ్మెల్యేలు కూడా మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతున్నారని,అలాగే గతంలో గృహ జ్యోతి కింద మంజూరు చేసిన ఇండ్లను పూర్తి చేయాలని ఇతర పార్టీ ల ఎం ఎల్ ఏ లు కోరారని,వాటిని కూడా మంజూరు చేసేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం కాళేశ్వరం కడితే కమిషన్ వస్తుందని ఆలోచించింది తప్ప పేదవాడికి ఇండ్లు కట్టించలేదన్నారు. అంతేకాక గృహ నిర్మాణ శాఖను అస్తవ్యస్తం చేసిందని అన్నారు.హుజూర్ నగర్ లో చేపట్టిన 2160 ఇందిరమ్మ హౌసింగ్ కాలనీని మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. హుజూర్ నగర్ రామస్వామి గుట్ట లో చేపట్టిన ఇండ్లను ఈ మార్చి 31 నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని అధికారులకు ఆదేశం ఇచ్చామని, గృహ నిర్మాణ పాలసీ ప్రకారం బహు పేదల నుండి ఇండ్లకు దరఖాస్తులను తీసుకొని మార్చి 31 లోపు వారికి ఇల్లు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. సంక్రాంతి లోపు లేదా ఈ నెలాఖరు నాటికి లబ్ధిదారులను గుర్తించి తుది జాబితా రూపొందించాలని చెప్పారు. హుజూర్నగర్ లోని బడుగు, బలహీన వర్గాల పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అంతకు ముందు మంత్రి హుజూర్నగర్ ఇందిరమ్మ ఇండ్ల కాలనీ లో ఇండ్ల నిర్మాణాల పై రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి గౌతమ్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, గృహనిర్మాణ శాఖ అధికారులు,కాంట్రాక్టర్ తో సమీక్షంచారు. ముందుగా మంత్రి ఇళ్ల నిర్మాణానికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ మార్చి 31 నాటికి ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని చెప్పారు. ఇంజనీరింగ్ అధికారులు తక్షణమే క్షత్రస్థాయిలో పరిశీలించి మిగిలిపోయిన పనులన్నింటిని గుర్తించి పనుల పూర్తికి ప్రతిపాదనలు పంపించాలని, గృహ నిర్మాణాలతోపాటు, రోడ్లు, విద్యుత్, తాగునీరు, వంటి మౌలిక సదుపాయాలన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. హుజూర్నగర్ కాలనీ పూర్తికి ప్రత్యేకంగా ఒక అధికారిని నియమించి ఎప్పటికప్పుడు పురోగతిని పరిశీలించి నిర్దేశించిన సమయంలోగా ఇళ్ల నిర్మాణం పూర్తిచేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. మిగిలిపోయిన పనుల పూర్తికి అవసరమైన అంచనాలను రూపొందించి పంపిస్తే ఈ నెల 15లోగా అనుమతులు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. అవసరమైతే పనులను విభజించి పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ 2012లో తాను గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో హుజూర్నగర్ హౌసింగ్ కాలనీ ని మంజూరు చేయించడం జరిగిందని, ప్రభుత్వ భూమి లేకపోయినప్పటికీ, దేవాదాయ శాఖ భూమి సుమారు 115 ఎకరాలను సేకరించి ప్రభుత్వానికి నిధులు చెల్లించి పనులు ప్రారంభించామని, గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 10 సంవత్సరాలలో పూర్తిగా పనులు నిలిపివేసిందని, తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన, ప్రాధాన్య పథకాల కింద గృహ నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. హుజూర్ నగర్ ఇందిరమ్మ ఇండ్ల కాలనీ తెలంగాణలోనే కాకుండా దేశంలో ఏ రాష్ట్రంలో చేపట్టని విధంగా నిరుపేదలకు మోడల్ హౌసింగ్ కాలనీగా నిలుస్తుందని తెలిపారు. హుజూర్నగర్ ఇందిరమ్మ కాలనీలో ఇళ్లకు మెరిట్ ఆధారంగా వెంటనే దరఖాస్తులను తీసుకోవాలని, నిరుపేదలు, ఇండ్లు లేని వారు,నూటికి నూరు శాతం అర్హత ఉన్న వారికే ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చేలా ఇందిరమ్మ ఇండ్ల నియమ, నిబంధనల ప్రకారం దరఖాస్థులు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. హుజూర్నగర్ ఇందిరమ్మ కాలనీలో ఇండ్ల నిర్మాణం తో పాటు, పాఠశాల ,అంగన్వాడి, హెల్త్ సెంటర్ ,కమ్యూనిటీ హాల్, ప్లే గ్రౌండ్ వంటి మౌలిక సదుపాయాలన్ని కల్పిస్తామని తెలిపారు . హుజూర్నగర్ హౌసింగ్ కాలనీ పూర్తికి ఇంజనీరింగ్ అధికారులకు, కాంట్రాక్టర్ కు పూర్తి సహకారం అందిస్తామని ,నాణ్యతతో పనులు పూర్తి చేయాలని మంత్రి అన్నారు. రాష్ట్రంలో సన్న బియ్యంతో పాటు, ఇందిరమ్మండ్లకు మంచి పేరు ఉందని అన్నారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ త్వరలోనే సూర్యాపేట జిల్లా మఠంపల్లి కి రానున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మరెడ్డి, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సెక్రటరీ గౌతం ,జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ,ఎస్పీ నరసింహ, జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి సిద్దార్థ్, ఆర్డీవో శ్రీనివాసులు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పన.

**-హుజూర్నగర్ లో 40 కోట్ల రూపాయలతో ఏటిసి, ఆరు కోట్ల రూపాయలతో ఐటిఐ కళాశాల నిర్మాణం.**

**-ఏ టి సి విద్యార్థులతో ముఖాముఖి**

**-ఏ టి సి కి త్రాగునీటి సరఫరా, టాయిలెట్స్,రవాణా సదుపాయం కల్పనకు నిధులు మంజూరు చేసిన.....**

**-రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి..**

**హుజూర్ నగర్ జనవరి 07 ( ప్రజా జ్యోతి)**

యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ఏర్పాటు చేసిందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. హుజూర్నగర్ పట్టణంలోని రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, ఐటిఐ కళాశాల నిర్మాణ పనుల పురోగతిని బుధవారం మంత్రి పర్యవేక్షంచి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏటీసీ ద్వారా అందించే శిక్షణలో ఆటోమేషన్, రొబోటిక్స్, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, 3ణ లెజర్ ప్రింటింగ్, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెసింగ్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, సిఎన్ సి మిషన్ టెక్నీషియన్ లాంటి ఆధునిక కోర్సులు ఉన్నాయని 2025-26 సంవత్సరం లో 172మంది విద్యార్థులు శిక్షణ తీసుకుంటున్నారని వారందరికీ నైపుణ్యాలు నేర్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా అధ్యాపకులు చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో రోబోటిక్స్ లో శిక్షణ తీసుకుంటున్న లింగగిరి గ్రామానికి చెందిన శ్రీలత, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెసింగ్ లో శిక్షణ తీసుకుంటున్న రాయనిగూడెం గ్రామానికి చెందిన ఉషారాణి, శ్రావణి లతో మాట్లాడారు.అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో శిక్షణ తీసుకుంటున్న



ప్రతి ఒక్కరికి శిక్షణ పూర్తయిన తర్వాత ఉద్యోగం కల్పించేందుకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో త్రాగునీటి వసతి,టాయిలెట్స్ ఏర్పాటు, రవాణా సదుపాయం కల్పించేందుకు వెంటనే నిధులు మంజూరు చేస్తానని మంత్రి ప్రకటించారు.అనంతరం 6 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఐటిఐ కళాశాల భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి నాణ్యత పాటిస్తూ పనులు వేగవంతంగా పూర్తి చేసి , జూన్ నాటికి తరగతి గదులు నిర్వహించేలా అందుబాటులోకి తీసుకొని రావాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.. కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మరెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పి కే నరసింహ, ఏటీసీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీరామ్ రెడ్డి, అధ్యాపకులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## సహకార బ్యాంకులకు నామినేటెడ్ డైరెక్టర్స్ చైర్మన్ వద్దు తక్షణమే ఎన్నికల నిర్వహించాలి: ఆల్వా మోహన్ రెడ్డి భువనగిరి మార్కెట్ మాజీ వైస్ చైర్మన్

బీబీనగర్, జనవరి 07(ప్రజాజ్యోతి )



:తెలంగాణ ప్రభుత్వం సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పద్ధతిన పాలకులను నియమించడం ప్రజాస్వామ్య విరుద్ధం తక్షణమే ఎన్నికల నిర్వహించి నామినేటెడ్ నిర్ణయం వెనక్కి తీసుకోవాలిని మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆల్వామోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. నామినేటెడ్ లో వచ్చేవారు రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తారు తప్ప రైతులకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉండరని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికైన డైరెక్టర్లు చైర్మన్లు ఉంటే స్థానికంగా సలహాలను సూచనలు చేస్తారు ఏ ఊరికి డైరెక్టర్ ఆ ఊరికి ఉంటాడు కాబట్టి ఎరువుల సమాచారం విత్తనాల సమాచారం వడ్ల సేకరణ సమాచారం ఎవరికి అవసరమైతే వారికి ఇచ్చే విధంగా సూచనలు చేస్తూ సహకార వ్యవస్థను బలోపేతం చేస్తారు ప్రస్తుతం రైతుబంధు రాకపోవడం రైతు రుణం మాఫీ పూర్తిగా కాకపోవడం వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ఎరువుల పంపిణీ కోసం తీసుకొచ్చిన కొత్త యాప్ తో ప్రయోజనం లేదని ఎరువుల దుకాణాల ముందు క్యూలైన్లు కట్టే ఎదురుచూస్తున్న ప్రభుత్వం ,పట్టించుకోవడంలేదని ఈ నిర్ణయాన్ని ముఖ్య మంత్రి వ్యవసాయ శాఖ మంత్రి ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సహకార వ్యవస్థ రాజకీయ పునరావాస కేంద్రంగా మారకూడదని వారు డిమాండ్ చేశారు నామినేటెడ్ చేస్తే రాజకీయ కార్యకర్తలు తయారుచేసినట్టే తప్ప రైతులకు మేలు జరగదు డిసీసీలను కూడా నియమించి సహకార వ్యవస్థను బలోపేతంచేయాలని వారు కోరారు ప్రస్తుతం వరు నాట్లు అయిపోయినందున ఇప్పటివరకు రైతుబంధు వేయలేదని రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు, సహకార వ్యవస్థలో చైర్మన్ ని డైరెక్టర్లని నామినేట్ చేస్తే కాంగ్రెస్ పార్టీకి ఉపయోగమని వారు అనుకుంటున్నారు తప్ప రైతులకు ఏమాత్రం ఉపయోగం ఉండదని ఇప్పటికీ నాలుగు సార్లు ఇవ్వవలసిన రైతుబంధు ఈ ప్రభుత్వం రెండే సార్లు ఇచ్చిందని తక్షణమే వరి నాట్లు కూడా పూర్తయినందున వెంటనే రైతుబంధు నిధులు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

## అంగన్వాడీ సెంటర్ ని సందర్శించిన రామునిగుండ్ల సర్పంచ్ బానోత్ గోపి నాయక్

బీబీనగర్, జనవరి 07(ప్రజాజ్యోతి)

: బీబీనగర్ మండలంలోని రామునిగుండ్ల తండ అంగన్‌వాడీ పాఠశాలలో పోషక ఆహారం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీలో అన్నప్రసాదన కార్యక్రమం కూడా నిర్వహించబడింది. కార్యక్రమంలో ముఖ్యంగా పిల్లలు మరియు గర్భిణీ మహిళలకు అవసరమైన పోషక ఆహారం ప్రాముఖ్యత, తక్కువ ఖర్చులో




ఎక్కువ పోషక విలువలున్న ఆహారాలను ఎలా అందించాలి అనే అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో రామునిగుండ్ల తండ సర్పంచ్ బానోతు గోపీ నాయక్, ఉపసర్పంచ్ శ్రావణి – శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ సెక్రటరీ, అంగన్‌వాడీ సునీత, గమ్మి గారు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

ప్రముఖ అడ్వకేట్ రమాదేవి

మహనీయుల స్ఫూర్తితో ఉద్యమించాలి

ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 07(ప్రజాజ్యోతి):





మహిళా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని,మహిళలపై పెరుగుతున్న వేధింపులు అత్యాచారాలు హింస ను అరికట్టాలని ప్రముఖ అడ్వకేట్ రమాదేవి,ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మ లు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సాయి గౌతమి జూనియర్ కళాశాలలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం 14వ జాతీయ మహాసభల సందర్భంగా ఐద్వా సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళలు చట్టాలు అమలుతీరు అనే అంశంపై సెమినార్లో వారు ప్రసంగించారు. విద్యార్థినిలకు పలు చట్టాలపై అవగాహన కల్పించిన అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు ప్రతిచోట వివక్షతకు, అన్యాయానికి గురవుతున్నారని, పేరుకు చట్టాలు ఉన్న అవి నిష్పక్షపాతంగా అమలు కావడంలో లోపం జరుగుతుందని వారన్నారు. స్త్రీ ,పురుషుల మధ్య సమానత్వం కొరవడిందని,మహిళల సమాన హక్కులు కాల రాయబడుతున్నాయన్నారు. మనువాద దురంకారంతో రోజు రోజుకు బాల్యవివాహాలు,వరకట్న వేధింపులు గృహహింస,పని ప్రదేశాలలో లైంగిక వేధింపులు జరుగుతున్నాయన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో అనేక పోరాటాలు ఉద్యమాలు చేసి చట్టాలను సాధించుకున్న వాటిని సక్రమంగా అమలు చేయడంలో అలసత్వం జరుగుతుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహిళలను నాలుగు గోడలకు పరిమితం చేస్తూ తిరోగమన విధానాలను ముందుకు తెస్తుందన్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పదేళ్ల కాలంలో మహిళలు మైనార్టీలు దళితులు అట్టడుగు వర్గాలకు భద్రత కరువైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మేదో వికాసాన్ని,ప్రజాస్వామ్యాన్ని,మహిళలకు ఉన్నత చదువులను మనువాదం సహించలేకపోతుందన్నారు. ఢిల్లీలో నిర్భయ ఘటన జమ్మూ కాశ్మీర్లో కత్వాలు 8 ఏళ్ల ఆసిఫాపై జరిగిన ఉదాంతం మణిపూర్లో రావణకాష్టంలో జరుగుతున్న మహిళలపై దాడులు దురాగతాలు బిల్ కిస్ బాన్ కేసుల్లో నిర్లక్ష్యంగా నిందితుల విడుదల,వారికి కొమ్ము కాయడం మహిళా రెజ్లర్ల పోరాటాన్ని చెవిన పెట్టకపోవడం,నిందితులకే కేంద్ర ప్రభుత్వం అండగా నిలవడం సభ్య సమాజాన్ని నివ్వెర పరుస్తుంది అన్నారు. మనువాదం మహిళలకు స్వేచ్ఛ ఉండకూడదని బానిసలుగా బతకాలని శాసిస్తుంది అన్నారు. మరోవైపు మేజర్లైన యువతీ యువకులు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కును కాలరాస్తూ,కుల దురహంకార హత్యలు పెరుగుతున్నాయన్నారు. మీడియాలో స్త్రీలను అసభ్యంగా,అశ్లీలంగా చిత్రీకరించడంతోపాటు అందాల పోటీల పేరుతో ఆమెను మార్కెట్ సరుకుగా దిగజారుస్తున్నారన్నారు. స్త్రీలు,బాలికల పైన,హింస అత్యాచార ఆగాలంటే,కఠినమైన చట్టాలతో పాటు సామాజిక వ్యవస్థలో మార్పు రావాలని వారన్నారు. మహిళల హక్కుల కోసం వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి,మల్లు స్వరాజ్యం,చాకలి ఐలమ్మ,పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు వెంకట చంద్ర,ఎల్గూరు జ్యోతి,రాష్ట్ర కమిటీ సభ్యులు మేకనబోయిన సైదమ్మ,జూలకంటి విజయలక్ష్మి,జిల్లా కమిటీ సభ్యురాలు షేక్ ఖజాబి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో 13 గొర్రె పిల్లలు మృత్యువాత

హాలియా,జనవరి7(ప్రజా జ్యోతి)

కుక్కల దాడిలో 13 గొర్రె పిల్లలు మృత్యువాత పడిన ఘటన అనుముల మండలంలోని ఇబ్రహీంపేట గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆవుల సైదులు అనే రైతుకు చెందిన గొర్రెలు ఇంటి ఆవరణలో ఉండగా సమీపంలో ఉన్న కుక్కలు గొర్రెల దొడ్డిలోకి జొరబడి పలు గొర్రెలపై దాడి చేశాయి. ఈ దాడిలో ఈ దాడిలో 13 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా పలు గోర్లు తీవ్ర గాయాల పాలయ్యాయి. గాయాల పాలైన గొర్రెలకు చికిత్స అందించేందుకు పశు వైద్యులకు సమాచారం ఇచ్చారు. గొర్ల మృతితో రైతు సైదులు కు సుమారు రూ. 2 లక్షల పైగా నష్టం వాటిలినట్లు సమాచారం.



## కేంద్ర ప్రభుత్వ జలాశయాల సర్వే పగడ్బందీగా నిర్వహించాలి

గుండాల, జనవరి 07 (ప్రజా జ్యోతి):

కేంద్ర ప్రభుత్వ సర్వేలో భాగంగా చేపడుతున్న ఏడవ చిన్న తరహా జలాశయాల సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని గుండాల తాసిల్దార్ ఎస్. హరికృష్ణ సూచించారు. గుండాల మండల కేంద్రంలో నిర్వహించిన జలాశయాల సర్వే శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వ సర్వే కార్యక్రమంలో భాగంగా ఏడవ చిన్న తరహా జలాశయాలు, రెండవ ప్రధాన జలాశయాల సర్వేకు సంబంధించిన శిక్షణ తరగతులను గుండాల మండల కేంద్రంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ సర్వే నిర్వహణకు ఎన్యూమరేటర్లుగా ఏఈఓలు, ఓటిఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లను నియమించినట్లు



చెప్పారు. మండలంలో ఉన్న చెరువులు, కుంటలు, బావులు, బోర్లు తదితర జల వనరులను గణన చేయడంతో పాటు, వాటి పరిధిలో ఉన్న నీటి పారుదల భూమి వివరాలను సర్వేలో నమోదు చేయనున్నట్లు వివరించారు. ఈ సర్వే శిక్షణ తరగతులను మండల గణాంకాధికారి జి. శ్రీనివాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎం. చండీరాణి, మండల తదితరులు పాల్గొన్నారు.

# ఏం పాపం చేసింది.. మిర్యాలగూడ...!

### నాడు జిల్లా చేయకపోతిరి.. నేడు కార్పొరేషన్ ఐనా ఇయ్యక పోతిరి..?

### దేశానికి బువ్వపెట్టే అన్నపూర్ణ గా ఉండటమే శాపమా..ఏలిన వారి పాపమా?

### నిలదీస్తున్న పట్టణ ప్రజలు

**మిర్యాలగూడ, జనవరి 07,( ప్రజాజ్యోతి ):**




పారిశ్రామికంగా శరవేగంగా అభివృద్ధి చెందుతూ.. దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా విరాజిల్లుతూ.. సహజ వనరులు మెండుగా ఉన్న మిర్యాలగూడ ప్రత్యేక జిల్లా చేయాలంటూ ముక్తకంఠంతో ఘోషించారు ప్రజలు... కానీ స్వార్థ






రాజకీయాలతో.. ప్రభుత్వాలకు అడుగులకు మడుగులోత్తే వారే తప్ప.. దిక్కార స్వరం వినిపించేవారు లేక.. అది డిమాండ్ గానే మిగిలిపోయింది. ప్రస్తుతం కార్పొరేషన్ స్థాయి కూడా దక్కక... వలస నాయకుల ఏలుబడిలో.. ఎదుగు బోదుగు లేక..మా బ్రతుకులు ఇంతేనా.. అంటూ మిర్యాలగూడ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేజర్ గ్రామపంచాయతీ గా ఉన్న మిర్యాలగూడ 1984 లో మున్సిపాలిటీ గామారింది.నాటినుండి అంచలంచలుగా ఎదిగి గ్రేడ్-1 మున్సిపాలిటీ గా మారింది.28.23 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉన్న మున్సిపాలిటీ లో సుమారు 1.70 లక్షల ప్రజలునివసిస్తుండగా, 93,020 మంది ఓటర్లుగా ఉన్నారు.జిల్లాల ఏర్పాటు కోసం గత ప్రభుత్వం ప్రయత్నిస్తున్న సమయం లోనే భౌగోళికంగా అన్ని అర్హతలు ఉన్న మిర్యాలగూడ ను ప్రత్యేక జిల్లా చేయాలంటూ ప్రజలు బలంగా వాదనలు వినిపించారు. కొంతమంది జిల్లా సాధన సమితిగా ఏర్పడి పలు రకాలుగా జిల్లా సాధనకోసం ఉద్యమించారు. కానీ ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వానికి విన్నవించే సరైన పాలకులు లేకపోవడంతో అది డిమాండ్ గానే మిగిలిపోయింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ప్రత్యేక జిల్లా కల సాకారం కాకపోగా, కనీసం మున్సిపాలిటీ కాస్తా కార్పొరేషన్ గా అయిన హోదా దక్కు తుందని భావించిన మిర్యాలగూడ ప్రజలకు ఇక్కడ కూడా నిరాశే మిగిలింది.

## వలస పాలకుల వల్లనే ఈ పరిస్థితా :



నాడు ప్రత్యేక జిల్లాగా, నేడు కార్పొరేషన్ గా హోదా దక్కకపోవటానికి స్థానికుడైన,బలమైన నాయకుడు లేకపోవడమే కారణమంటూ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చినా ఇక్కడ మాత్రం గతంలో, వర్తమానంలో వలస పాలకుల ఏలుబడి కొనసాగుతుందని అందుకే మిర్యాలగూడ పై సవతి తల్లి ప్రేమ చూపు తున్నారంటూ ప్రజల పేర్కొంటున్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి మిర్యాలగూడ కు హోదా దక్కే విధంగా కృషి చేసే నాయకులుకరువయ్యారని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణానికి సమీపంలో ఉన్న శ్రీనివాస్ నగర్, వెంకటాద్రిపాలెం, శెట్టిపాలెం, యాద్గార్ పల్లి, అవంతిపురం,బాధలాపురం, గూడూరు లను మున్సిపాలిటీలో విలీనం చేసినట్లయితే, పరిధి పెరిగి,జనాభా రెండు లక్షలకు పైగా చేరుకుం టుందని, వార్డుల సంఖ్య 60 దాటుతాయని దీంతో కార్పొరేషన్ హోదా దక్కేందుకు అన్ని రకాలుగా అవకాశం ఉంటుందని పాలకులు ఆ విధంగా కృషి చేయాలని పట్టణ ప్రజలు కోరుకుం టున్నారు. ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేర్చేందుకు పాలకులు ఆ విధంగా ముందుకు పోవాలని ప్రజలు అభిప్రాయపడు తున్నారు.



## ఆత్మకూర్ గ్రామసభలో వెల్లువెత్తిన మౌలిక వసతుల సమస్యలు ఉ పరిష్కారానికి హామీ ఇచ్చిన సర్పంచ్ బీసు ధనలక్ష్మ చందర్ గౌడ్



**ఆత్మకూర్ ఎం జనవరి 7( ప్రజా జ్యోతి)**

రాష్ట్రవ్యాప్తంగా ప్రతిగ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమలు వారోత్సవాలు నిర్వహించారు. అలాగే గ్రామసభ నిర్వహించి సమావేశానికి గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మ చందర్ గౌడ్ అధ్యక్షత వహించగా,ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామసభలో గ్రామ అభివృద్ధి అంశాలు, సంక్షమ పథకాల అమలు, మౌలిక వసతులపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు తాగునీటి సమస్య, గ్రామంలోని అంతర్గత రహదారుల దుస్థితి, డ్రైనేజీ సౌకర్యాల లేమి, వీధి దీపాలు పనిచేయకపోవడం వివిధ వార్డులో ఉన్న సమస్యలని వార్డు సభ్యులను అడిగి తెలుసుకున్నారు.సమావేశంలో మాట్లాడిన సర్పంచ్ బీసు ధనలక్ష్మ చందర్ గౌడ్ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని, గ్రామస్తుల సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ ప్రజల సహకారంతోనే గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీస్కుళ్లగలమని తెలిపారు. సంబంధిత అధికారులు సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు భద్రత అందరి బాధ్యత

**కోదాడ టౌన్, జనవరి 07 (ప్రజా జ్యోతి):**

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఉమార్ అన్నారు. రోడ్డు భద్రత మహోత్సవంలో భాగంగా బుధవారం కోదాడ పట్టణంలోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో డ్రైవర్లు, యజమానులకు మరియు తేజ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పక పాటించాలని, చిన్నపాటి నిర్లక్ష్యం నిండు ప్రాణాలను బలి తీసుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చట్టాలకు అనుగుణంగా ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ సందర్భంగా పలు రకాల చట్టాలను వివరించారు. ?మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్ జిలాని మాట్లాడుతూ డ్రైవర్లు అతివేగాన్ని నియంత్రించుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. లారీ యజమానులు తమ వాహనాల ఫిట్నెస్ విషయంలో రాజీ పడకూడదని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ సోసియేషన్ అధ్యక్షలు చింతకుంట్ల లక్ష్మనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య, కోదాడ అసోసియేషన్ అధ్యక్షలు తునాం కృష్ణ, సెక్రటరీ యలమందల నరసయ్య, జిల్లా గౌరవ అధ్యక్షలు పైడిమర్రి వెంకటనారాయణ, ఆవుల రామారావు, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి,లారీ అసోసియేషన్ జానీ, సమ వెంకటరెడ్డి, పెద్ది చంద్రమౌళి, గుండపునేని నాగేశ్వరరావు, విలాస కవి నరసరాజు, పెద్ది అంజయ్య పాఠశాల యాజమాన్యం సంతోష్ కుమార్, జానకి రాములు, సోమ నాయక్ డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అందరికీ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షల తో నమస్కారం

కోదాడ టౌన్, జనవరి 07 (ప్రజా జ్యోతి):

నూతన సంవత్సరం మరియు సంక్రాంతి పండుగ సందర్భంగా జయవరపు పరమేశ్వరి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 9న అనగా శుక్రవారం రోజు శ్రీమన్నారాయణ కాలనీలోని సాయి నేహ నిలయం వద్ద మహిళలకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పోటీలు మధ్యాహ్నం ఒంటిగంటకు ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమవుతాయి. ముగ్గుల అనంతరం సాయంత్రం నాలుగు గంటల నుండి 5:30 గంటల వరకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రధానోత్సవం జరుగుతుంది. ముగ్గుల పోటీలలో పాల్గొన దలచిన మహిళలు శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల లోపు పేరు నమోదు చేసుకొని బాక్స్ నెంబర్ పొందగలరని విజ్ఞప్తి. ముగ్గుల పోటీలలో పాల్గొని మహిళలు ఎవరి ముగ్గులు వాళ్ళే తెచ్చుకోవాలని మనవి. బహుమతుల ఎంపికల లో న్యాయ నిర్ణీతలదే తుది నిర్ణయం. 1 నుండి 4 బహుమతుల తోపాటు పాల్గొన్న వారందరికీ కన్సోలేషన్ ప్రైజులు ఇవ్వబడును. ముగ్గుల పోటీలలో 10 సంవత్సరాల లోపు బాలికలకు అనుమతి ఉండదు. ముగ్గుల పోటీల సమయం ఒక గంట మాత్రమే.

ఇట్లు. పరమేశ్వరి పౌండేషన్ నిర్వాహకులు.

వివరాలకు 98482 18 122 నెంబర్ ను సంప్రదించగలరు.

# గ్రామ అభివృద్ధి కోసం యువత భాగస్వామ్యం కావాలి

ఆలేరు జనవరి 7 (ప్రజా జ్యోతి)

గ్రామ అభివృద్ధి కోసం యువత ముందుకు సాగుతూ అందులో భాగస్వామ్యం కావాలని గ్రామ సర్పంచ్ కంతి మధు, మొదటి వార్డు సభ్యులు చిలుకు నీరోషా స్వామి అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలో మొదటి గ్రామ సభకు హాజరై మాట్లాడుతూ ప్రతి వార్డులో వార్డ్ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. పారిశుద్ధ కార్మికులకు షెడ్యూల్ ఏర్పాటు చేసి సోమవారం నుండి శుక్రవారం వరకు రోజు రెండు వార్డుల చొప్పున మోరీలు క్లీన్ చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నారు. స్కూల్లో విద్యార్థులకు టాయిలెట్స్ నిర్మించాలన్నారు. మన స్కూలు యొక్క పూర్వ విద్యార్థులతో పాలకవర్గం స్నేహపూర్వక సంబంధం ఏర్పాటు చేసుకొని మన పాఠశాల అభివృద్ధి కోసం ఊరు అభివృద్ధి కోసం కృషి చేయాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దూడల



శ్రీధర్, వార్డ్ సభ్యులు గ్రామపంచాయ సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు

# గ్రామంలో మద్యం అమ్మకూడదు

## గ్రామ సర్పంచికి వినతి పత్రం అందజేత

ఆలేరు జనవరి 7 (ప్రజా జ్యోతి)



గ్రామంలో మద్యం తాగడం వల్ల ఆరోగ్యాలు చెడిపోతున్నాయని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శార్బనాపురం గ్రామంలో మద్యం అమ్మకం పూర్తిగా బంధు చేయాలని గ్రామ యువకుడు బోడ చింటూ గ్రామ సర్పంచ్ మొగులగాని నరసయ్యకు బుధవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పాలకవర్గం సమావేశం నిర్వహించుకుని గ్రామ ప్రజల ఆలోచన మేరకు నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కనకరాజు, ఉప సర్పంచ్ మౌనిక సురేష్, మాజీ సర్పంచ్ శ్రీహరి, మాజీ ఉపసర్పంచ్ నరేష్, వార్డు సభ్యులు రాజు, వెంకటేష్, మధు, సిపిఎం మండల నాయకులు సత్య రాజయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అంగడి బిక్షపతి, సిరిగిరి సారయ్య, ఏదు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# గ్యార కుటుంబ ఆత్మీయ సమ్మేళనం

ఆలేరు జనవరి 7 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో పద్మావతి ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గార కుటుంబ ఆత్మీయ సమ్మేళనం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటిపేరు ఉన్న గ్యార కుటుంబ ఆత్మీయ బంధువులు వివిధ జిల్లా సిద్దిపేట జనగామ రంగారెడ్డి హైదరాబాద్ బోనగిరి కామారెడ్డి ఆలేరు గుడివాడ నల్గొండ కొలనుపాక పటేల్ గూడెం ప్రాంతాల్లో ఉన్న గ్యార కుటుంబ సభ్యులు హాజరయ్యారు. వివిధ ప్రాంతాల్లో గెలిచిన



సర్పంచ్ ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు ప్రభుత్వ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్యార కుటుంబం ఆవిర్భావ దినోత్సవం జనవరి 7 2024న ఏర్పాటు చేసే ప్రతి సంవత్సరం జనవరి 7న జరపడం జరుగుతుందన్నారు. అనంతరం సర్పంచులు ఉపసర్పంచిగా గెలిచిన వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ పోశెట్టి గ్యార , సిద్దిపేట గ్యార మహేష్, కుమారస్వామి పటేల్ గూడెం సర్పంచ్, గ్యార కవిత సంపత్ కుమార్ సర్పంచ్ సాయి గూడెం, గ్యార మనీషా వెంకటేష్ ఉపసర్పంచ్ ముక్తానంతారం, సింగర్ గ్యార యాకన్న, బాలచందర్ తిరుపతి సురేష్ సంతోష్ చంద్రం నవీన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మ గణపతి యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

హాలియా,జనవరి7(ప్రజా జ్యోతి)

సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ లక్ష్మ గణపతి యూత్ ఆధ్వర్యంలో హాలియా పట్టణంలో బుధవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.పోటీలలో భారీ సంఖ్యలో పాల్గొని తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా ముగ్గులను వేసి అలంకరించారు.పోటీలలో గెలుపొందిన మహిళలకు మొదటి బహుమతి జీ.వాసవి రూ.6116/-రెండవ బహుమతి టి. గాయత్రి రూ.5116/-మూడవ బహుమతి జీ.భవాని రూ.4116/- నాలుగవ బహుమతి ఆర్.జనని రూ.3116/-ఐదవ బహుమతి జె. నాగలక్ష్మ



లకు రూ.2116/- లు సీఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.కార్యక్రమంలో బచ్చు సతీష్,సముద్రాల అరవింద్, నోముల నరేష్,చిట్టిప్రోలు రంజిత్, కర్నాటి గురునాథ్,పగిడిమర్రి వెంకటేష్,మహేష్,బచ్చు వెంకన్న, పొట్టుముత్తు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ కాలమానం ఆవిష్కరణ

చిట్యాల జనవరి 07 (ప్రజా జ్యోతి ప్రతినిధి):

చిట్యాల పట్టణంలో టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ను బుధవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ వేదిక జిల్లా ఉపాధ్యక్షులు బదుగు అరుణ, ప్రధానోపాధ్యాయులు బోడ సుశీలతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం తక్షణ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని పెండింగ్ లో ఉన్న డి. ఎల్ ను విడుదల చేయాలని కోరారు. దేశ మల్ల నాగయ్య మాట్లాడుతూ ఇంటింటి కుల సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు ఇప్పటివరకు వేతనం ఇవ్వలేదని ఇప్పటికైనా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడుగోజు సతీష్, నర్రా సరళ, శ్రీరంగ రామలింగయ్య, జానకి, చంద్రశేఖర్, రామ్మోహన్, సాదిక్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు

### ఆలయాన్ని సందర్శించిన శ్రీ త్రిదండి రామచంద్ర జీయర్ స్వామి

### పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అర్చకులు

**చిట్యాల జనవరి 07(ప్రజా జ్యోతి ప్రతినిధి):**





చిట్యాల మండలం నేరడ గ్రామంలో శ్రీ ఆండాళ్ శ్రీ ఆల్వార్ల సహిత శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో 45వ మార్గాలి ధనుర్మాస వ్రతంలో భాగంగా 23వ రోజున బుధవారం నాడుశ్రీ త్రిదండి రామచంద్ర జీయర్ స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆయనకు ఆలయ అర్చకులు శ్రీరంగం పాండురంగచార్యులు, మరిగంటి శ్రీనివాసాచార్యులు, మరిగంటి లక్ష్మనరసింహచార్యులు ఉదయ్ కుమార్ ఆచార్యులు, ఆలయ కమిటీ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరము దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ పాపని జనార్దన్ మాట్లాడుతూ జీయర్ స్వామి వారు ఆలయము నాలుగో సారి సందర్శించి పురాతన ఆంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మానము పునర్ ప్రతిష్ట జరిపించారూ అని గుర్తు చేశారు, దేవాలయానికి నిత్య పూజ శాశ్వత నిధి 50 లక్షలు ఏర్పాటు చేయ సంకల్పించామని ఇందుకుగాను స్వామివారి కృప కావాలని కోరారు. త్వరలో మీ సంకల్పం సిద్ధిస్తుందని జీయర్ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు పిల్లలమర్రి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి ముషం శ్రీనివాస్(కేబుల్ ), ఆనందం కృష్ణయ్య, చెరుపల్లి గోవర్ధన్,ముషం భరత్ కుమార్, దాతలు పాశం స్వరూప రామిరెడ్డి, దుబ్బాక ప్రమోదా రంగారెడ్డి, పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి కృష్ణయ్య,జట్టి యాదయ్య, సంకోజు శిరీష భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా ఎస్పీని కలిసిన సర్పంచ్



**నూతనకల్.. జనవరి 07 ప్రజాజ్యోతి :**

మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామ సర్పంచ్ పాండవుల లింగన్న మండల ఎస్సై నాగరాజు ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా కొత్తా గురవయ్య ఏకగ్రీవ ఎన్నిక....

**కోదాడ రూరల్ జనవరి 7 ( ప్రజా జ్యోతి )**



కోదాడ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా చిమిర్యాల గ్రామ సర్పంచ్ కొత్తా గురవయ్యను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కోదాడ మండల సర్పంచుల సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సమావేశంలో మండలంలోని 16 గ్రామాల సర్పంచులు కొత్త గురవయ్యను ఏకగ్రీవంగా ఫోరం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అనంతరం తోటి సర్పంచులు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కొత్తా గురవయ్య మాట్లాడుతూ, మండల అభివృద్ధి, గ్రామ సమస్యల పరిష్కారం కోసం అందరితో కలిసి పనిచేస్తానని తెలిపారు. సర్పంచుల ఐక్యతతో ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, గ్రామ సర్పంచులందరికీ ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులందరూ గ్రామాలభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు మంత్రి, ఎమ్మెల్యే , సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు తీసుకోవచ్చు గ్రామాలలోని మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతి ఒక్కరు పనిచేయాలని తెలిపారు మండలంలో ఉన్న సర్పంచులంతా ఐక్యమత్యంతో పనిచేసి మండలాన్ని నెంబర్ వన్ మండలం గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. సర్పంచుల ఫోరం జనరల్ సెక్రటరీగా పాలకి సురేష్, ఉపాధ్యక్షులుగా లిక్కి గురవమ్మ, కోశాధికారిగా మందుల నాగయ్య, సలహాదారులుగా పోతురాజు సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అల్సాకాని భవాని, డి బాబ్జి నాయక్, పోలంపల్లి కుటుంబరావు, కాసాని సంధ్య, బాదావత్ హాజీ నాయక్, గంగిరెడ్డి తులిశమ్మ, రావుల భవాని, బాణావత్ ఝాన్సీ, గువ్వల శిరీష, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తొలి మేయర్ గా బీసీలకు అవకాశం కల్పించాలి

### బీసీ యువజన సంక్షమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీసీ యూత్ జేఏసీ చైర్మెన్ కట్టెకోలు దీపెందర్

**నల్గొండ జనవరి 07(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం నల్గొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ గా ప్రకటించడం పట్ల బీసీ యువజన సంక్షమ సంఘం హర్షం వ్యక్తంచేశారు. కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి బీసీ యువజన సంక్షమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బీసీ యూత్ జేఏసీ చైర్మెన్ కట్టెకోలు దీపెందర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ నల్గొండ మున్సిపాలిటీ కార్పొరేషన్ గా ఏర్పాటు అయినందున త్వరలో జరగబోయే ఎన్నికల్లో మేయర్ పదవిని బీసీలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. తొలి మేయర్ పదవిని బీసీలకే కేటాయించి బీసీల మీద తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. అదేవిధంగా కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు అమలుచేసిన తర్వాతే మున్సిపాలిటి జడ్పీటిసి ఎంపీటీసీ ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నూతనంగా ఏర్పాటు అయిన కార్పొరేషన్ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించి రాష్ట్రంలో నల్గొండ ఉత్తమ కార్పొరేషన్ గా రూపుదిద్దుకునే విధంగా కృషి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి కొడదల శంకర్, నారగోని వెంకట్, పట్టణ అధ్యక్షుడు విశ్వనాధుల శివకుమార్, బొమ్మగాని సందీప్ కుమార్, తుమ్మ సాత్విక్, అందే రాకేష్, శివ, వెంకట్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయస్థాయి 490వ ర్యాంక్ సాధించిన స్వామినారాయణ్ గురుకుల్ విద్యార్థి హర్ష

చివ్వెంల జనవరి 07(ప్రజా జ్యోతి):నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రేష్ఠ 9వ తరగతి ప్రవేశ పరీక్షలో తమ పాఠశాల ఎనిమిదవ తరగతి విద్యార్థి కొప్పాకుల హర్ష జాతీయస్థాయిలో 490వ ర్యాంక్ సాధించి ప్రతిభను చాటినట్లు జిల్లా కేంద్రం సమీపంలోని శ్రీస్వామినారాయణ్ గురుకుల్ పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్.శ్రీనివాస్ ఆనంద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.దేశవ్యాప్తంగా సుమారు 12 లక్షల మంది విద్యార్థులు ఈ ప్రతిష్టాత్మక పరీక్ష రాయగా,అందులో 490వ ర్యాంకు సాధించడం గర్వ కారణమని అన్నారు.ఈ విజయానికి తమ పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్యతో పాటు పూజ్య మహంతస్వరూపదాస్ స్వామీజీ ఆశీర్వాదాలు, మార్గదర్శకత్వం కూడా ప్రధాన కారణమని అన్నారు.భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.జాతీయ స్థాయి ర్యాంక్ సాధించిన హర్షను పాఠశాల డైరెక్టర్ హార్దిక్,ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు అభినందించారు.



# రోడ్డు విస్తరణకు పట్టణ ప్రజలు సహకరించాలి

### - సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్

### చివరి నోటీస్ పంపిణీ

మిర్యాలగూడ, జనవరి 07,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలో ఎన్ హెచ్ -167 (కోదాడ - జడ్చర్ల) రోడ్డు విస్తరణ పనులకు పట్టణ ప్రజలు సహకరించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కోరారు. బుధవారం చివరి నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఒక కిలోమీటర్ వరకు రోడ్డు విస్తరణ పనులు జరగనున్నాయని గణేష్ మార్కెట్ నుండి రాజీవ్ చౌక్ వరకు 90 అడుగులు, రాజీవ్ చౌక్ నుండి సుధా బ్యాంకు వరకు 84 అడుగుల వెడల్పుతో నాలుగు వరుసల బీటీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్,ఫుట్ పాత్ లు,



డ్రైనేజ్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ పరిహారం కోసం 54 కోట్లు మంజూరు కాగా, ఇప్పటికే 205 మంది లబ్ధిదారులకు 44 కోట్ల రూపాయల పరిహారం అందజేయడం జరిగిందన్నారు.




మిగిలిన 55 మంది లబ్ధిదారులు తమ డాక్యుమెంట్లు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సమర్పించి పరిహారం పొందవలసిందిగా కోరారు. షాపులు, ఇండ్ల యజమానులు స్వచ్ఛందంగా ఖాళీ చేసి, రోడ్డుకు అడ్డుగా ఉన్న వాటిని శిథిలం చేసేందుకు సహకరించాలంటూ కార్యాలయం నుండి రెండవ 3 ఈ నోటీసు జారీ చేయడం జరిగిందని 60 రోజుల గడువు కూడా ముగిసిపోయిందని తెలిపారు. కాగా మిగిలిన వారికి తక్షణమే ఖాళీ చేయవలసిందిగా చివరి నోటీస్ అందజేయడం జరిగిందన్నారు. డిస్మాంటిల్ సమయంలో రోడ్డుకు అవసరమైన స్థలాన్ని వదిలి సెట్ బ్యాక్ పాటిస్తూ ఇంటి మరమ్మత్తులు పునర్నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాంటి వాటికి మున్సిపల్ అనుమతి ఇవ్వటం జరుగుతుందన్నారు. సెట్ బ్యాక్ నిబంధన పాటించని ఇంటికి అనుమతులు ఇవ్వడం జరగదని తెలిపారు. ప్రజల సౌకర్యం కోసం అన్ని వసతులతో ఏర్పాటు చేసే రోడ్డు విస్తరణ పనులకు పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. ఆయన వెంట ఆర్ ఐ లు రామకృష్ణ, కృష్ణయ్య, రెవిన్యూ మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# రాజన్నగూడెంలో రేషన్ సబ్ సెంటర్ ప్రారంభం

### ప్రజల దశాబ్దాల సమస్యకు ముగింపు

### తహసీల్దార్ జ్యోతి

### సబ్ సెంటర్ మంజూరుకు కృషి చేసిన దాసరి తిరుమలేష్‌కు

### గ్రామస్తుల కృతజ్ఞతలు

**మోత్కూర్ జనవరి 7 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు రాజన్నగూడెం గ్రామంలో రేషన్ సబ్ సెంటర్‌ను మోత్కూర్ తహసీల్దార్ జ్యోతి, ప్రారంభించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్‌తో కలిసి కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి సబ్ సెంటర్‌ను ప్రారంభించారు. రాజన్నగూడెం గ్రామ ప్రజలు రేషన్ సరుకుల కోసం ప్రతి నెల మోత్కూర్ పట్టణానికి సుమారు మూడు కిలోమీటర్లు ప్రయాణించాల్సి వచ్చేది. బస్సులు కూడా సరైన విధంగా ఆగకపోవడంతో మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి



తిరుమలేష్ జిల్లా కలెక్టర్ హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లగా, స్పందించిన కలెక్టర్ రేషన్ సబ్ సెంటర్ మంజూరు చేశారు. సబ్ సెంటర్ ప్రారంభం అనంతరం గ్రామస్తులు జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. తహసీల్దార్ జ్యోతిని శాలువాతో సన్మానించారు. అలాగే సబ్ సెంటర్ మంజూరుకు కృషి చేసిన దాసరి తిరుమలేష్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు మాజీ కౌన్సిలర్ వనం స్వామి, రేషన్ డీలర్ పద్మ, పేరాల గురునాథ్ రెడ్డి, భాషబోయిన బిక్షం, మందడి నరేందర్ రెడ్డి, చల్ల యాదయ్య, సురేందర్ రెడ్డి, కొండకింది పురుషోత్తం రెడ్డి, కొంగరి ఐలయ్య, కొంగరి మల్లయ్య, కవిత, చలకాని పిచ్చమ్మ, బండారు సత్తమ్మ, వి. స్వరూప, సుదగాని యాదమ్మ, వెంకటమ్మ, గౌరమ్మ, అనసూయ, కమలమ్మ, చంద్రమ్మ, విజయమ్మ మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సుంకిశాల గ్రామాభివృద్ధి లక్ష్యంగా తీర్మానం: సర్పంచ్ దుర్గయ్య

### విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించాలి

నాంపల్లి,జనవరి,07(ప్రజా జ్యోతి):మండలంలోని సుంకిశాల గ్రామపంచాయతీ కార్యాలయం నందు బుధవారం స్థానిక సర్పంచ్ కలకొండ దుర్గయ్య అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ గ్రామ సభలో గ్రామాభివృద్ధి కొరకై ప్రజల యొక్క సలహాలు, సూచనలు తీసుకొని వివిధ రకాల అభివృద్ధి పనులకు తీర్మానం చేశారు. పాలకవర్గ సభ్యులందరితో కలిసి ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో ఒకే తరగతి గది ఉన్నందున ఇబ్బంది పడుతున్నామని అన్ని తరగతుల విద్యార్థులకు ఒకే తరగతి గదిలో పాఠాలు బోధిస్తున్నట్లు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాలకవర్గానికి వివరించారు. వెంటనే స్పందించిన వారు వారం



రోజుల్లో అదనపు తరగతి గది ఏర్పాటు చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు నాణ్యమైన విద్య మరియు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ప్రతివారం విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న గుడ్లతో పాటు సర్పంచ్ తన సొంత ఖర్చులతో ఒకరోజు చైన్ తో పిల్లలకు ఆహారం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించి గ్రామ సమస్యలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్ది రజిత, పంచాయతీ కార్యదర్శి మరియు వార్డు సభ్యులు నేతల మౌనిక, కలకండ అరవింద్, ఎరుకల సునీత, జింకల రమ్య, స్థానిక పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామీణ విద్యార్థులు యువత క్రీడలలోనూ రాణించాలి

**సంస్థాన్ నారాయణపురం,**

జనవరి 07, (ప్రజాజ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు యువకులు క్రీడలలోనూ రాణించాలని సంస్థాన్ నారాయణపురం ఎస్సై జగన్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఎస్ ఎన్ పి ఎల్ సీజన్ 5 క్రికెట్ పోటీలను స్పాన్సర్లు స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ముద్దంగుల నరసింహ, దోనూరు జయపాల్ రెడ్డి, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ లతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై జగన్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మండల స్థాయిలో క్రికెట్ పోటీలను నిర్వహించి యువతను ప్రోత్సహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొండేటి నరసింహ, మాజీ ఎంపీటీసీలు, ప్రస్తుత వార్డు సభ్యులు, టోర్నమెంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల నాగరాజు, సీజన్ 5 అధ్యక్షుడు కొండ నవీన్ గౌడ్, నిర్వాహకుడు కొండ శ్రీకాంత్ గౌడ్, క్రీడాకారులు గ్రామ ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.



# కాళోజీ గ్రంథలయానికి 800 పుస్తకాల బహూకరణ

**సంస్థాన్ నారాయణపురం,**

జనవరి 07, (ప్రజాజ్యోతి) : గ్రంథలయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సంస్థాన్ నారాయణపురం మండలం జనగామ గ్రామంలోని ప్రజాకవి కాళోజీ గ్రంథలయ సంస్థ అధ్యక్షుడు ఆందోళన కోరారు. బుధవారం హైదరాబాద్ బుక్ ఫెయిర్ వారు 800 పుస్తకాలను ఈ గ్రంథలయానికి అందజేశారు. ఈ సందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ ఇప్పటివరకు దాతల సహకారంతో 7 వేల పుస్తకాలను సేకరించి గ్రంథలయంలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ పుస్తకాలలో నిరుద్యోగ యువకులు విద్యార్థినీ విద్యార్థులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లోడే యాదయ్య, గజవెల్లి భాస్కర్, కొండూరు స్వామి, తండా నాగభూషణం, మాధవి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ కి రజీనామా చేసిన హెూలియా దాసరి రాష్ట్ర అధ్యక్షులు టంటం జహంగీర్, టంటం భార్గవ్ బీబీనగర్ మాజీ ఎంపీటీసీ-3




బీబీనగర్, జనవరి 07 (ప్రజాజ్యోతి )

బీబీనగర్ మండల కేంద్రంలో బీబీనగర్ హెూలియా దాసరి కులస్థులకు అన్యాయం జరగడానికి ప్రధాన కారణం వారి సమస్యల పరిష్కారంలో జాప్యం, ప్రభుత్వ పథకాల అమలులో లోపాలు, ఎస్సీ వర్గీకరణ వంటి అంశాలపై వారి డిమాండ్లను పట్టించుకోకపోవడం. ఈ అంశంపై వారు తెలంగాణలో పలుమార్లు ఆందోళనలు చేసి, తమ సమస్యల పరిష్కారం కోసం భువనగిరి ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులను కలిసి వినతిపత్రాలు సమర్పించారు, ముఖ్యంగా హెూలియా దాసరి సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని, కాంగ్రెస్ పార్టీలో మాకు అన్యాయం జరిగిందని అందుకే పార్టీని వీడడం జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షులు టంటం జహంగీర్, బీబీనగర్ మాజీ ఎంపీటీసీ3 భార్గవ్ తెలిపారు.

## మద్యం మత్తులో లారీ డ్రైవర్

గ్రామ సర్వీస్ రోడ్డుఉమెయిన్ రోడ్డు మధ్యలోకి దూసుకెళ్లిన లారీ

గ్రిల్స్, విద్యుత్ స్థంబాలు ధ్వంసం

మోత్కూర్, జనవరి 7 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల కేంద్రంలోని పాలడుగు గ్రామ పరిధిలో ఏపీ 20 టిబి 3123 నంబరు గల లారీ సర్వీస్ రోడ్డు నుంచి మెయిన్ రోడ్డు మధ్యలోకి అదుపు తప్పి దూసుకెళ్లిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో రోడ్డుకు ఇరువైపుల ఏర్పాటు చేసిన ఇనుప గ్రిల్స్‌తో పాటు పలు విద్యుత్ స్థంబాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. మద్యం మత్తులో ఉన్న లారీ డ్రైవర్ అధిక వేగంతో వాహనం నడపడంతో నియంత్రణ కోల్పోయి నేరుగా సర్వీస్ రోడ్డు దాటి మెయిన్ రోడ్డు వైపు దూసుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు. అదృష్టవశాత్తూ ప్రమాదం జరిగిన సమయంలో రోడ్డుపై పాదాచారులు గానీ, ఇతర వాహనాలు గానీ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనతో కొంతసేపు రవాణాకు అంతరాయం ఏర్పడగా, పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ధ్వంసమైన విద్యుత్ స్థంబాల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడగా, సంబంధిత శాఖ అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో వాహనాలు అధిక వేగంతో వెళ్లడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు భద్రత దృష్ట్యా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వారు అధికారులను కోరారు.



# గురుకులాల్లో 5,6నుండి 9 తరగతుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

చివరి తేది జనవరి 22

ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణ నాయక్



మిర్యాలగూడ, జనవరి 07,( ప్రజాజ్యోతి ):

తెలంగాణ గురుకుల పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి, 6వ నుంచి 9వ తరగతి ప్రవేశాల కొరకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఇంద్రవత్ కృష్ణ నాయక్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 22 వరకు దరఖాస్తు ఆన్ లైన్ ప్రక్రియ కొనసాగుతుంద న్నారు.ఆసక్తి గల విద్యార్థులు రూ.100 చెల్లించి దరఖాస్తు చేసుకో వాలని తెలిపారు. ఫిబ్రవరి 22 ఆదివారం రోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించ బడుతుందన్నారు.ఎంపిక చేయబడిన జిల్లాకేంద్రాల్లో పరీక్షలునిర్వహించబడతాయని తెలిపారు.దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుల ధృవీకరణ,ఆదాయధృవీకరణ, ఆధార్ కార్డు, జనన ధృవీకరణ, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, మొబైల్ నెంబర్ తప్పనిసరిగాసమర్పించాల్సి ఉంటుందన్నారు. ఎస్సీ గురుకుల పాఠశాల లలో మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ (బాలురు,బాలికలు), జగద్గిరిగుట్ట సైనిక్ స్కూల్ (బాలికలు),రుక్మాపూర్ సైనిక్ స్కూల్ (బాలురు) ప్రత్యేక పాఠశాలల్లో 6వ తరగతి ప్రవేశాల కొరకు కూడా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు.అర్హత గల విద్యార్థులు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకుని నిర్దిష్ట తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కృష్ణ నాయక్ కోరారు.

# ఘనంగా బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ జన్మదిన వేడుకలు

నల్గొండ జనవరి 7 (ప్రజా జ్యోతి)

బీజేపీ రాష్ట్ర నాయకులు, నల్లగొండ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పిల్లి రామరాజు యాదవ్ 43వ పుట్టినరోజు సందర్భంగా ఉదయం 6:గంటలకు దర్వేషపురం రేణుక ఎల్లమ్మ దేవాలయం లో పూజాకార్యక్రమం నిర్వహించి అనంతరం బిసి సంఘం, యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో నల్గొండ గొల్లగూడ ప్రభుత్వ హాస్పిటల్ లో పెషేంట్ లకు అల్పాహారం, పండ్లు, బ్రేడ్ ప్యాట్లు పంపిణి చేశారు. నల్గొండ పట్టణంలోని అక్కలయిగూడెం నందు గల వారి క్యాంప్ కార్యాలయం వద్ద బీజేపీ నాయకులు, బీసీ సంఘం నాయకులు, యాదవ సంఘశీ నాయకులు ఆర్_ ఎస్ ఫౌండేషన్ సభ్యులు, వారి అభిమానుల సమక్షంలో బాణసంచా కాల్చి, హరితహారం కార్యక్రమం నిర్వహించి కేక్ కటింగ్ మరియు రక్తధాన శిబిరం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర నాయకులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్, మాజీ కౌన్సిలర్ లు గుర్రం వెంకన్న, మొరిశెట్టి నాగశ్వర్ రావు, బీసీ సంఘశీ జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు బెల్లి నాగరాజు యాదవ్ గారు దేవాలయ చైర్మన్, బీజేపీ నాయకులు లకడాపురం వెంకటేశ్వర్లు, బిసి సంఘం జిల్లా కోశాధికారి జెర్రిపోతుల రమేష్ గౌడ్,నల్గొండ మండలం నాయకులు జాన్ రెడ్డి,పిల్లి కృష్ణంరాజు,పిల్లి శివరాజు,పంజాల యాదగిరి,నరాల శంకర్, ఏరుకొండ హరి,దొండ ముతేష్,కమ్మంపాటిఅజయ్, ఆలోజు రాజు, చామకూరి మహేష్,రుద్రాక్షు వెంకన్న,కోమటిరెడ్డి ఉపేందర్ రెడ్డి,పాల్గొన్నారు.అనంతరం మాట్లాడుతూ..ఈ రామరాజు కి ఆ అయోధ్య బాల రామయ్య ఆశీస్సులతోనిండు నూరేళ్ల



ఆయురారోగ్యాలతో ఉండాలి అని నల్లగొండ నియోజకవర్గం లోని పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు చేసేలా ఆర్థికంగా, రాజకీయం గా ముందుకు పోయేలా నల్లగొండ నియోజకవర్గం ప్రజలు, భగవంతుడు ఆశీస్సులు ఉండాలి అని అన్నారు .నల్గొండ పట్టణం,కనగల్ మండలం,తిప్పర్తి మండలం తాజామాజీ సర్పంచులు,వార్డు మెంబర్లు,ఎంపీటీసీలు జిల్లా నలుమూలల నుంచి పార్టీలకు అతీతంగా వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# పండుగకు ఊరెళితే చెప్పి వెళ్ళండి .. ఆలేరు సిఐ యాలాద్రి



ఆలేరు జనవరి 7 ప్రజా జ్యోతి

సంక్రాంతి పండుగ సందర్భంగా ఆలేరు పట్టణంతోపాటు గ్రామాలకు చెందిన ప్రజలు అమ్మగారి ఇండ్లకు వెళ్తూ ఉంటారు. ఇలా వెళ్లేవారు ముందస్తు జాగ్రత్తగా పోలీస్ స్టేషన్లో సమాచారం అందించినట్లయితే ఆ ఇండ్ల మీద పోలీసునిగా ఉంటుందని ఆలేరు సిఐ యాలాద్రి అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మాట్లాడుతూ పోలీసులకు సమాచారం ఇవ్వడం వల్ల పెట్రోలింగ్ లో ఆయా ఇళ్లపై ప్రత్యేక నిగా ఉంచుతామని తెలిపారు. అలాగే నేరాల నియంత్రణలో ప్రజలు సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. అదే సమయంలో ప్రయాణాల చేసేటప్పుడు ఇండ్లల్లో నగదు బంగారం ఇతర విలువైన వస్తువులను ఉంచవద్దని వాటిని బ్యాంకు లాకర్లు ఇతర సురక్షతమైన ప్రదేశాల్లో భద్రపరుచుకోవాలని కోరారు. ఈ చిన్నపాటి జాగ్రత్తలు దొంగతనాల నివారణకు తోడ్పడతాయని తద్వారా పండుగను ప్రశాంతంగా జరుపుకోవచ్చని తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే తక్షణమే 100 కు ఫోన్ చేయాలన్నారు .

# ట్రాన్స్ జెండర్ల అభివృద్ధి కోసం ఉపాధి పునరావాస పథకం ప్రారంభం - సిడిపిఓ రేఖల మమత

మిర్యాలగూడ జనవరి 07,( ప్రజాజ్యోతి ):

ట్రాన్స్ జెండర్ల ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి పునరావాస పథకం ప్రారంభించినదని మిర్యాలగూడ ఐసీడిఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆఫీసర్, దివ్యాంగ సంక్షమ శాఖ అధికారిణి రేఖల మమత తెలిపారు. బుధవారం విలేఖరులతోమాట్లాడుతూ వ్యవసాయం, వ్యాపారం, సేవారంగాల్లో రుణాలు తీసుకుని సద్వినియోగంచేసుకోవాలని ఆమె కోరారు. ఈపథకం వల్ల ట్రాన్స్ జెండర్లు సమాజంలో గౌరవ ప్రధమైన జీవితం గడప వచ్చని ఆమె అన్నారు. ఈ నెల 12 లోపు ఉపాధి పథకం కింద నల్లగొండ జిల్లా దివ్యాంగ సంక్షమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. అదేవిధంగా దివ్యాంగులు కూడ ఉపాధి అవకాశాలను సద్వినియోగంచేసుకోవాలని ఆమె కోరారు. ఆమె వెంట బ్లాక్ కో ఆర్డినేటర్ కవిత, సూపర్ వైజర్లు నాగమణి, బి.రాధిక, నజీమా బేగం, లీలాకుమారి, హేమదేవి నిహారిక, వాణి, పద్మలు ఉన్నారు.



# ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్ట్రాంగ్ రూమ్ లను పరిశీలించిన కమిషనర్






మిర్యాలగూడ జనవరి 07,( ప్రజాజ్యోతి ): మున్సిపాలిటీ ఎన్నికలు-2026కు గాను మిర్యాలగూడ మునిసిపాలిటీలో పాలకవర్గ ఎన్నికల నిర్వహణకు గాను ఎన్నికల సామాగ్రి పంపిణి, స్ట్రాంగ్ రూం, ఓట్ల లెక్కింపు కేంద్రాలను మునిసిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్ బుధవారం పరిశీలించారు. మిర్యాలగూడపట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణి కేంద్రంగా నిర్ణయించారు. అదేవిధంగా మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డుగోదాముల్లో బ్యాలట్ బాక్సులను భద్రపరిచేందుకు, ఓట్ల లెక్కింపుకుఅనుకూలమైన గోదాములను పరిశీలిం చారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో 48 వార్డులున్నందున సత్వరం ఓట్ల లెక్కింపు నిర్వహించేందుకు అనుకూలంగా ఉన్న గోదాములును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ వెంకన్న, మేనేజర్, రెవెన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, టిపిఎస్ అంజయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, టీపీబిఓ చరణ్ తేజ, ఎఇ నవీన్, జెఎ శంకర్, పర్యావరణ ఇంజనీర్ శ్వేతలు ఉన్నారు.

# జిల్లాలో దొంగతనాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ

## తరచూ దొంగతనాలకు పాల్పడుతున్న అలవాటైన నేరస్తులకు కఠిన హెచ్చరిక

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ జనవరి 7 (ప్రజా జ్యోతి)

జిల్లా పరిధిలో ఇటీవల కాలంలో తరచూ దొంగతనాలు,చోరీలు, చైన్ స్నాచింగ్, ద్విచక్ర వాహనాల చోరీలు, ఇళ్లలో చోరీలు వంటి నేరాలకు పాల్పడుతున్న అలవాటైన నేరస్తులపై జిల్లా పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరించనున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు. జిల్లాలో గతంలో దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులందరినీ జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రానికి హాజరు పరచి కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించి, నేరాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో నేరాలను మానుకొని,సమాజంలో గౌరవప్రదమైన, చట్టబద్ధమైన జీవితం గడపాలని వారికి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..జిల్లాలో నేరాలకు అలవాటుపడిన వ్యక్తుల కదలికలపై పోలీస్ శాఖ ఇప్పటికే ప్రత్యేక నిఘా బృందాలు, నైట్ పెట్రోలింగ్ టీములు, సీసీటీవీ నిఘా వ్యవస్థల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా తరచూ నేరాలకు పాల్పడుతున్న నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, అనుమానితులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. నిందితులు ప్రవర్తనను వెంటనే మార్చుకోకపోతే, ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ (పిడి యాక్ట్ ), రౌడీషీట్‌లు, బైండోవర్ కేసులు కఠిన చట్టాల కింద అరెస్టులు మరియు రిమాండ్ వంటి చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ కఠినంగా హెచ్చరించారు. ప్రజల ఆస్తి,ప్రాణ భద్రతలకు కూడా తమ ఇళ్ల వద్ద భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని, సీసీటీవీ_మెరాలను ఏర్పాటు చేసుకోవాలని, పొరుగువారితో సమన్వయం ఉంచాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు కనిపిస్తే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు వెంటనే సమాచారం అందించాలని కోరారు. దొంగతనాలకు పాల్పడుతున్న వారు సత్ప్రవర్తనతో నేరాలను మానుకొని ఉపాధి మార్గాల వైపు



అడుగులు వేయాలని, అలాంటి వారికి పోలీస్ శాఖ తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశారు.



# నాగార్జునసాగర్‌లో నో హెల్మెట్ - నో పెట్రోల్ షురూ

ప్రమాదాల నివారణకు జిల్లా ఎస్పీ ప్రత్యేక చర్యలు

బంకుల వద్దే వాహనదారులకు చైతన్యం

హెచ్పీ,ఇండియన్ ఆయిల్ బంకుల్లో ప్రారంభించిన

నో హెల్మెట్ నో పెట్రోల్

క్షేత్రస్థాయిలో పక్కాగా నిబంధనలు అమలు చేయాలి

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

సాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య

నాగార్జునసాగర్ జనవరి 7 ప్రజా జ్యోతి

రహదారి భద్రత కేవలం నినాదానికే పరిమితం కాకుండా,ప్రతి వాహనదారుడి బాధ్యతగా మార్చేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక నిబంధనలను ఏర్పాటు చేసింది, బుధవారం నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా చేపట్టిన నో హెల్మెట్ నో పెట్రోల్ కార్యక్రమాన్ని నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య ప్రారంభించారు,బుధవారం రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టాన్ని నివారించేందుకు పోలీస్ శాఖ చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమానికి స్థానిక పెట్రోల్ బంకులు వేదికయ్యాయి,నాగార్జునసాగర్‌లోని హెచ్.పి మరియు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకుల్లో పట్టణ ఎస్ఐ ముత్తయ్య ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన స్వయంగా వాహనదారులకు హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించారు,హెల్మెట్ ధరించని వాహనదారులకు పెట్రోల్ పోయవద్దని బంక్ నిర్వాహకులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు,ప్రతి పెట్రోల్ బంకు వద్ద హెల్మెట్ లేనిదే పెట్రోల్ లేదు అని తెలిపే అవగాహన బోర్డులను ఏర్పాటు చేశారు,హెల్మెట్ లేకుండా వచ్చిన యువత,వాహనదారులు క్షమంగా ఇంటికి వెళ్లాలంటే హెల్మెట్ తప్పనిసరని హెచ్చరించారు,ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ ముత్తయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ప్రజల ప్రాణరక్షణ కోసమే ఈ నిబంధనను ఏర్పాటు చేస్తున్నామన్నారు,రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారిలో 80 శాతం మంది తలకు గాయాలు కావడం వల్లే ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, హెల్మెట్ అనేది పోలీసుల కోసం ధరించేది కాదు,మీ కుటుంబం కోసం ధరించాలి,ఒక చిన్న నిర్లక్ష్యం ఒక కుటుంబాన్ని రోడ్డున పడేస్తుంది.అందుకే జిల్లా ఎస్పీ ఈ నిర్ణయం తీసుకున్నారు.ప్రజలు పోలీసులకు సహకరించి,హెల్మెట్ ధరించాలని ఆయన పేర్కొన్నారు,అలాగే పెట్రోల్ బంకుల వద్ద సీసీ కెమెరాల ద్వారా మరియు పోలీస్ సిబ్బంది ద్వారా నిరంతరం ప్రత్యేక నిఘా ఉంటుంది,పోలీసుల



నిబంధనలు పాటించని పెట్రోల్ బంకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు కేవలం ఆంక్షలే కాకుండా,వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు,ప్రారంభంలో వాహనదారుల నుండి కొంత అసహనం వ్యక్తమైనప్పటికీ పోలీసులు వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు హెల్మెట్ లేని కారణంగా పెట్రోల్ దొరకకపోవడంతో చాలామంది వాహనదారులు వెనుతిరిగి వెళ్లి హెల్మెట్లతో రావడం కనిపించింది.ఈ నిబంధన నిరంతరం కొనసాగితేనే ప్రమాదాల రేటు తగ్గుతుందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గురునాథం,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్

## జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సిద్ధం

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ జనవరి 07 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

: నల్గొండ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదినికి వివరించారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పై వీడియో







కాన్ఫరెన్స్ నిర్వహించారు. నల్గొండ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ (రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు వివరిస్తూ జిల్లాలోని 7 మున్సిపాలిటీలో ఎన్నికలకు సర్వం సిద్ధం చేశామన్నారు. అఖిలపక్ష నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఓటరు జాబితా పై వారు ఇచ్చిన అభ్యంతరాలు స్వీకరించామని, ఓటరు జాబితాలో ఫోటోలు రావాలని కొంతమంది రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగారని తెలిపారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేశామని, అలాగే బ్యాలెట్ బాక్సులు, టీముల ఏర్పాటు,సిబ్బంది శిక్షణ,తదితర ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుమిదిని జిల్లా కలెక్టర్ల తో మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను ఓటరు జాబితా మరియు అఖిలపక్ష సమావేశాల ఏర్పాటు, సమావేశంలో వారు చెప్పిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూసుకోవాలని, ఎన్నికల కమిషన్ ఎప్పుడు నోటిఫికేషన్ జారీ చేసిన ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, అందుకు తగ్గట్టు ఏర్పాట్లు చేసుకోవాలని ,అఖిలపక్ష ప్రతినిధుల నుండి ఓటరు జాబితా పై స్వీకరించిన అభ్యంతరాలు, వారు చెప్పిన అభ్యంతరాల ను పరిగణంలోకి తీసుకొని తుది ఓటరు జాబితా ప్రకటించాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసుకోవాలని, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు ఏర్పాటు వంటి అంశాలపై సూచనలు చేశారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి తదితరులుఈ వీడియో కాన్ఫెరెన్స్ కు హాజరయ్యారు.

# రాచకొండ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలి

యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం కార్యదర్శి ఎండి జహంగీర్

సంస్థాన్ నారాయణపురం,

జనవరి 07, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలానికి సాగునీరు అందించే రాచకొండ ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం సూర్కంటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ హైదరాబాదుకు అతి దగ్గరలో ఉన్న సంస్థాన్ నారాయణపురం మండలానికి సాగునీరు లేకపోవడం బాధాకరమన్నారు. కేవలం వర్షాలపైనే ఆధారపడి వ్యవసాయం చేయడం రైతులకు తీవ్ర నష్టాన్ని చేకూరుస్తుంది అన్నారు. శివన్నగూడెం ప్రాజెక్టు కృష్ణ నేటితో నింపి రాచకొండ ఎత్తిపోతల పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సాగునీరు కోసం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చమని డిమాండ్ చేశారు. రాచకొండ ఎత్తిపోతల పథకం కోసం ఐక్యంగా ఉద్యమించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుంటూజు శ్రీనివాసాచారి, మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యురాలు మల్లేపల్లి లలిత, సీనియర్ నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, మండల నాయకులు చింతకాయల నరసింహ, పిట్ట రాములు, దౌల జంగయ్య, కడ్తాల భిక్షం, సుర్వి కృష్ణమూర్తి, బొమ్మ గౌని శంకరయ్య, దొంతగోని శంకరయ్య, బొడ్డుపల్లి లాలయ్య, ఆరుట్ల రాజు, సైదులు, పిట్ట హరిత తదితరులు పాల్గొన్నారు.

